శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు మాఘ మాసం - శుక్లపక్షం సూర్యోదయం - ఉ. 6:49 సూర్యాస్తమయం - సా. 6:10 తిథిః దశమి రా. 9:29 వరకు తరువాత ఏకాదశి సంస్కృత వారం భృగు వాసరః నక్షత్రం రోహిణి సా. 6:40 వరకు తరువాత మృగశిర యోగం ఇంద్ర సా. 4:10 వరకు కరణం తైతుల ఉ. 10:09 వరకు గరజి రా. 9:29 వరకు వర్జ్యం రా. 12:08 నుండి రా. 1:42 వరకు దుర్ముహూర్తం మ. 12:52 నుండి మ. 1:38 వరకు మ. 12:52 నుండి మ. 1:38 వరకు రాహుకాలం ఉ. 11:05 నుండి మ. 12:30 వరకు యమగండం మ. 3:20 నుండి సా. 4:45 వరకు గుళికాకాలం ఉ. 8:15 నుండి ఉ. 9:40 వరకు బ్రహ్మముహూర్తం తె. 5:13 నుండి ఉ. 6:01 వరకు అమృత ఘడియలు మ. 3:33 నుండి సా. 5:06 వరకు అభిజిత్ ముహూర్తం మ. 12:07 నుండి మ. 12:53 వరకు

e-paper

# ఈ -కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

శుక్రవారం | 7-2-2025 | హైదరాబాద్ | e-kaburu.com



మహేశ్ మూవీలో విలన్? సినీ కబుర్లు



ఉద్యోగాలపై ఏఐ ప్రభావం.. నారాయణమూర్తి ఏమన్నారంటే.. 4



త్రాగు నీటిని అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు 2



చరిత్ర సృష్టించిన రవీంద్ర జడేజా 6

# ముగిసిన సీఎల్పీ మీటింగ్..

## వారిపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయం

హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సీఎల్పీ సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ప్రకటించారు. అలాగే ఇటీవల పార్టీ లైన్ దాటుతున్న నేతల అంశంపై సీఎల్పీలో సమావేశంలో చర్చించారు.

- సందేహాలుంటే అంతర్గతంగా చర్చించేందుకు సీనియర్ నేతల సూచన
- స్థానిక సంస్థల ఎన్నికల కార్యాచరణపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం
- బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణపై కీలక చర్చ
- ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రెండు భారీ బహిరంగ సభలు నిర్వహణకు నిర్ణయం
- ఖర్గే, రాహుల్ గాంధీ వంటి అగ్రనేతలను సభలకు ఆహ్వానించే యోచన

**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 06 : అనంతరం ఎవరైనా నేతలు కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలను వ్యతిరేకిస్తే.. కఠినంగా వ్యవహరించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. అలాగే పార్టీ విధానాలపై ఎవరికైన అనుమానాలు ఉంటే.. అంతర్గతంగా చర్చించాలని ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నేతలు సూచించినట్లు తెలుస్తోంది. అంతకు ముందు స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యచరణపై ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు



సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణపై కీలకంగా చర్చించారు. ఈ రెండు చారిత్రాత్మక నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించారు. అలాగే బీసీ కులగణన తో పాటు ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై.. రెండు భారీ బహిరంగ సభలు పెట్టాలని నిర్ణయించారు. (మిగతా 2 వ పేజీలో)

# అది కాంగ్రెస్ నుంచి ఆశించడం తప్పే

## కాంగ్రెస్ ఫ్యామిలీపై ప్రధాని మోదీ చురకలు

- ప్రధాని మోదీ విమర్శలు
- కాంగ్రెస్ ఒక కుటుంబ పార్టీగా మారింది
- సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ కాంగ్రెస్‌లో సాధ్యం కాదు
- బీఆర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఎప్పుడూ గౌరవించలేదు
- దేశానికి ఎదురయ్యే సమస్యలను తెలివిగా పరిష్కరించాలి
- నేషన్ ఫస్ట్ అనేదే మా విధానం
- ఎస్సీ, ఎస్టీలను బలోపేతం చేస్తున్నాం
- భారత వికాస యాత్రలో మహిళల పాత్ర కీలకం
- దివ్యాంగుల కోసం మిషన్ మోడ్‌లో పథకాలు ప్రవేశపెట్టాం
- ట్రాన్స్‌జెండర్ల గౌరవానికి అవసరమైన చర్యలు తీసుకున్నాం



సుదీర్ఘ సమయంపాటు దేశాన్ని కాంగ్రెస్ పాలించింది. అంతపెద్ద పార్టీ ఒక కుటుంబానికి పరిమితమైంది. అందుకే ఆ పార్టీలో సబ్ కా సాత్..సబ్‌కా సాత్ వికాస్ సాధ్యం కాదని ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు.

**ఈ-కబురు,ఢిల్లీ**

ఫిబ్రవరి 06 : గురువారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రధాని మోదీ రాజ్యసభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'దేశానికి ఎదురయ్యే సమస్యలను చాలా తెలివిగా పరిష్కరించాలి. పదేళ్లుగా సుపరిపాలన అందిస్తున్నాం. దేశ ప్రజలు మాకు మూడోసారి అవకాశం ఇచ్చారు. మా డెవలప్‌మెంట్ మెడల్‌ను సమర్థించారు. సబ్ కా సాత్.. సబ్‌కా వికాస్ అనే నినాదంతో ముందుకెళ్తున్నాం. (మిగతా 2 వ పేజీలో)



# నట్టేట ముంచినందుకు కాంగ్రెస్‌పై కొట్లాడుదాం..

## ప్రజలకు హరీశ్‌రావు పిలుపు

- హక్కుగా రావాల్సిన పథకాలను సాధించుకుందాం
- బీఆర్ఎస్ ప్రజలకు అండగా ఉంటుంది, ధైర్యం కోల్పోవద్దు

రాష్ట్ర ప్రజలారా.. ఆత్మహత్యలు పరిష్కారం కాదు. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ పార్టీపై కొట్లాడుదామని పిలుపునిచ్చారు. హక్కుగా రావాల్సిన పథకాలను సాధించుకుందామన్నారు. బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని.. ధైర్యం కోల్పోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని రాష్ట్ర ప్రజలకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు భరోసానిచ్చారు.

**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 06 : లబ్ధిదారుల జాబితాలో తన పేరు లేదని గ్రామసభలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించి ములుగు జిల్లా (మిగతా 2 వ పేజీలో)




# పర్యావరణ హితానికే ఎలక్ట్రిక్ వాహనాలు

"2026 డిసెంబర్ 31 వరకు రోడ్డు, రిజిస్ట్రేషన్ టాక్స్ మినహాయింపు"

"పర్యావరణ పరిరక్షణ కోసం తక్కువ కాలుష్య ఉద్గారాల టెక్నాలజీ ప్రోత్సాహం"

"ఈవీ వాహనాల వినియోగంతో రవాణా రంగంలో కొత్త దిశగా అడుగులు"

- "వాయు కాలుష్యాన్ని తగ్గించడమే లక్ష్యం"
- ఈటో మోటార్స్ ఫ్లిక్స్ బస్, ఏసీ ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవం
- "పర్యావరణ పరిరక్షణ కోసం ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంపు"
- "ఆర్టీసీ బస్సులను పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చే ప్రణాళిక"

## రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 06 : పర్యావరణ పరిరక్షణకు తెలంగాణ రాష్ట్రంలో రవాణా వ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి సీఎం రేవంత్ రెడ్డి ఎలక్ట్రిక్ వాహనాల వాడకం పెంచడం కోసం కొత్త విధానాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. (మిగతా 2 వ పేజీలో)



# తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు!

కేబినెట్‌లో ప్రస్తుతం 12 మంది మంత్రులు మరో 6 మందికి అవకాశం

సీఎం రేవంత్ రెడ్డి వద్దనే కీలక శాఖలు - హెూం, విద్యాశాఖలు

సీనియర్ ఎమ్మెల్యేల మధ్య పోటీ తీవ్రతరం

కేబినెట్ విస్తరణపై మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీతో భేటీ

బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ, స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చ

**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 06 : తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారైనట్లు సమాచారం. సాయంత్రం ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలు వెళ్లనున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ, (మిగతా 2 వ పేజీలో)



# కేంద్రమంత్రులతో కేటీఆర్ భేటీ.. కీలక వ్యాఖ్యలు

- కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో భేటీ - యూజీసీ నిబంధనల మార్పుపై అభ్యంతరాలు వ్యక్తం
- మిడ్ మానేరు రోడ్ కమ్ రైల్ బ్రిడ్జ్ అంశంపై గడ్కరీతో భేటీ

**ఈ-కబురు,ఢిల్లీ**

ఫిబ్రవరి 06 : యూజీసీ నిబంధనల మార్పు గురించి తమకు అభ్యంతరాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఇందులో భాగంగానే తాము కేసీఆర్ సూచన మేరకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసినట్టు కేటీఆర్ తెలిపారు. ఇదే సమయంలో వీసీలుగా నిష్ణాతులు ఉండాలని సూచించినట్టు వెల్లడించారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ఈరోజు కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతలు కలిశారు. (మిగతా 2 వ పేజీలో)

# త్రాగు నీటిని అందించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు





- 6 కోట్ల వ్యయంతో 35 లక్షల లీటర్ల సామర్థ్యం గల నీటి పారిశుద్ధి ప్లాంట్ ప్రారంభం
- హిమాయత్ సాగర్ నుంచి శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయనున్న ప్రభుత్వం
- ఓఆర్ఆర్ పరిసర గ్రామాల్లో 780 కోట్లతో నీటి ఎద్దడి నివారణ చర్యలు
- హైదరాబాద్ నగరానికి గోదావరి నీటిని తీసుకురావడానికి టెండర్ల ప్రక్రియ పూర్తి
- 215 కోట్లతో సిసి రోడ్లు,కమ్యూనిటీ హాల్స్, డ్రైనేజ్ పనులు, వీధిదీపాలు ఏర్పాటు
- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

**ఈ-కబురు,రంగారెడ్డి**

ఫిబ్రవరి 06 : ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీటిని అందించేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు.గురువారం రాజేంద్రనగర్ నియోజక వర్గం బండ్లగూడ జాగిర్ కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్ కార్యాలయాన్ని, త్రాగునీటి శుద్ధి కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బండ్లగూడ జాగిర్ కార్పొరేషన్ పరిధిలో నీటి ఎద్దడి నివారణకు హిమాయత్ సాగర్ జలాశయం నుంచి నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు 6 కోట్ల వ్యయంతో 35 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన నీటి పారిశుద్ధ ప్లాంటును వినియోగంలోకి తెచ్చినట్లు మంత్రి తెలిపారు. కాలనీలో కనీస సౌకర్యాల కల్పన కోసం 215 కోట్లు కేటాయించి సిసి రోడ్లు, బీ.టీ రోడ్లు,కమ్యూనిటీ హాల్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, వీధి దీపాలు సమకూర్చుతున్నట్లు ఆయన తెలియజేశారు. ఓఆర్ఆర్ అవతల పరిసరాల గ్రామాల్లో 780 కోట్లతో నీటి ఎద్దడి నివారణ కొరకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా 7 వీజల గోదావరి నీటిని హైదరాబాద్ నగరానికి తెచ్చేందుకు కావలసిన టెండర్ల ప్రక్రియను పూర్తి చేసినట్లు వెల్లడిరచారు. మూసి పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న నిరుపేదలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని అన్నారు. ఈరోజు 9.50 లక్షల వ్యయంతో అన్ని హంగులు కలిగిన నూతన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ భవన సముదాయాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని మంత్రి అన్నారు.చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అని అన్నారు. ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని తెలిపారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదవారికి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తామని తెలిపారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయుటకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాజేందర్ నగర్ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, మాజీ మేయర్లు, కార్పొరేటర్లు, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రమంత్రులతో కేటీఆర్ భేటీ..


(మొదటి పేజీ తరువాయి)

భేటీ అనంతరం ఢిల్లీలో కేటీఆర్ మీడియాతో మాట్లా డుతూ..'కేసీఆర్ సూచన మేరకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిశాం.యూజీసీ నిబంధనల మార్పు గురిం చి మా పార్టీ అభిప్రాయాన్ని కేంద్రానికి తెలిపాము.యూ జీసీ నిబంధనల మార్పు గురించి మాకు అభ్యంతరాలు ఉన్నాయి. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా సెర్చ్ కమిటీల ను రాష్ట్ర గవర్నర్‌కి బాధ్యతలు ఇవ్వడం సరికాదని చెప్పాము. వీసీలుగా నిష్ణాతులు ఉండాలని సూచించిన ట్టు తెలిపారు.గిరిజన విద్యార్థులకు నష్టం జరిగే విధంగా మార్పులు చేస్తున్నారు. నో సూటబుల్ క్యాండిడేట్ నిబం ధన రాజ్యంగ విరుద్ధంగా ఉంది. ఫ్యాకల్టీ ఎంపికలో సీనియారిటీ ప్రకారమే కాకుండా సబ్జెక్టుపై అవగాహన ఉన్నవారికి సరైన విధానాలు పాటించాలని కేంద్రమంత్రిని కోరాం. NH-365బీ సిరిసిల్ల నుంచి కోరుట్ల వరకు పొడిగించాలని, టూరిజం అభివృద్ధి చెందుతుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కూడా కోరడం జరిగిందన్నారు.ఇదే సమయలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల పిటిషన్ సుప్రీంకోర్టులో ఫిబ్రవరి 10వ తేదీన విచారణ జరగబోతుంది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు పడాల్సిందే.

## సీఎం రేవంత్ రెడ్డికి వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రశంసలు

**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 06 : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రత్యేకంగా అభినందించింది. రాష్ట్ర అభివృద్ధి దిశగా సమర్థమైన నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్న సీఎం రేవంత్ రెడ్డిని సుసంపన్నత, నగర రవాణా సౌకర్యాలు, న్యాయపూర్వక ఆర్థిక వృద్ధి వంటి అత్యవసరమైన గ్లోబల్ అంశాలపై ఆయన చూపిన దృష్టి, లోతైన అవగాహన, విశ్వవ్యాప్త లక్ష్యాలపై స్పష్టమైన ఆలోచనలతో ప్రపంచ వేదికపై తెలంగాణ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని డబ్ల్యుఈఎఫ్ తన అధికారిక లేఖ పత్రంలో ప్రశంసించింది. రేవంత్ రెడ్డి సుదూరదృష్టిని, సమర్థమైన ఆలోచన విధానాన్ని, సమాజ హితం కోసం ఆయన చేపడుతున్న కార్యక్రమాలను ప్రత్యేకంగా కొనియాడింది.ముఖ్యంగా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తెలంగాణ అభివృద్ధికి అమలు చేస్తున్న ప్రణాళికలు, నగర రవాణా వ్యవస్థను సులభతరం చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించే ప్రణాళికలు బాగు న్నాయని పేర్కొంది. సమాజంలో సమానత్వాన్ని పెంపొందించి, వృద్ధిని న్యాయబద్ధంగా ప్రజలంద రికీ చేరువ చేయడం, పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధిపై ఆయన అవలంబిస్తున్న స్పష్టమైన విధానాలను డబ్ల్యుఈఎఫ్ తన లేఖలో ప్రస్తావిస్తూ ప్రశంసించింది. రాబోయే పదేళ్లలో తెలంగాణ ట్రిలియన్ డాలర్ల ఎకనామిగా



మారుతుందన్న రేవంత్ మాటలు డబ్ల్యుఈఎఫ్ సదస్సుకు హాజరైన పెట్టుబడుదారులకు స్ఫూర్తిని చ్చాయని పేర్కొంది.ఆధునిక సాంకేతికత, ప్రతిభ, స్వచ్ఛమైన ఇంధనం, స్థిరమైన, సమానమైన వృద్ధిలో తెలంగాణను అగ్రగామిగా నిలపడానికి ఉద్దేశించిన రైజింగ్ తెలంగాణ 2050 యొక్క మీ లక్ష్యాన్ని నెరవేర్చడానికి రాబోయే కార్యక్రమాలు, పెట్టుబడి అవకాశాల గురించి భారతదేశంపై కంట్రీ స్ట్రాటజీ డైలాగ్‌లో తెలుసుకోవడానికి ప్రపంచ పెట్టుబడిదారులు ఆసక్తి చూపారని తెలిపారు. 2047 నాటికి దేశంలోనే హైదరాబాద్ నగరాన్ని తొలి కర్బన రహితంగా మార్చాలన్న మీ ప్రతిష్టాత్మకమైన రోడ్‌మ్యాప్ , అలాగే ఏఐ హబ్ గా, భవిష్యత్ టెక్నాలజీకి కేంద్రంగా అభివృద్ధి చేయాలనే మీ ప్రణాళికలు సదస్సులోని బిల్డింగ్ రీజెనరేటివ్, సర్క్యులర్ ప్లేసెస్ సెషన్‌లో పాల్గొన్న పెట్టుబడిదారులను బలంగా ఆకట్టుకున్నాయని ప్రశంసించింది.రేవంత్ రెడ్డి ఆశయ సాధనకు, భవిష్యత్తు ప్రణాళికల అమలుకు మీ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి మేము ఎదురుచూస్తున్నా మని డబ్ల్యుఈఎఫ్ పేర్కొంది.

## నట్టేట ముంచినందుకు కాంగ్రెస్‌పై కొట్లాడుదాం..

(మొదటి పేజీ తరువాయి)

బుట్టాయిగూడెంకు చెందిన కుమ్మరి నాగయ్య (నాగేశ్వర్ రావు) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు విచారం వ్యక్తం చేశారు. పట్టించుకోవాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుంటే, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ముఖం చాటేస్తే, ఆ కుటుంబానికి ధైర్యం చెప్పింది బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. నాగయ్యకు మంచి వైద్యం అందించి, ప్రాణాలు కాపాడేందుకు ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఎంతో ప్రయత్నించిందని.. కానీ దురదృష్టవశాత్తు నాగయ్య ప్రాణాలు వదిలారని పేర్కొన్నారు.

తన చావుతోనైనా అర్హులైన పేదలకు పథకాలు ఇవ్వాలని అధికారులకు చెబుతూ పురుగుల మందు తాగి, ఆసుపత్రి పాలైన నాగయ్య దుస్థితికి ప్రభుత్వమే కారణమని హరీశ్‌రావు అన్నారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య అని పేర్కొన్నారు. ఉన్నదాంతో కుటుంబాన్ని పోషిస్తూ జీవితం గడుపుతున్న నాగయ్య కుటుంబంలో గ్రామ సభల పేరిట నిప్పులు పోసింది కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు. భర్తను, తండ్రిని కోల్పోయి కన్నీరు మున్నీరు అవుతున్న భార్య, ముగ్గురు ఆడబిడ్డలను ఎవరు ఆదుకోవాలని ప్రశ్నించారు.పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి పొందాలనే యావతో, ఎలాంటి ముందస్తు ప్రణాళిక లేకుండా, లబ్ధిదారుల ఎంపిక సరిగ్గా జరపకుండా, జాబితా విడుదల చేస్తూ ప్రజల్లో గందరగోళం రేపింది కాంగ్రెస్ పార్టీ అని హరీశ్‌రావు విమర్శించారు. దీంతో పాటు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలకే పథకాలు అంటూ బాహాటంగా ప్రకటించడంతో గ్రామ సభల్లో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పట్ల ప్రజల్లో ఆందళన మొదలైందని అన్నారు. దరఖాస్తుల పేరిట దగా చేయడం తప్ప, ఏడాది పాలనలో మీరు చేసిందేముందని నిలదీశారు. గ్రామ సభల సాక్షిగా తిరగబడ్డ జనం, ఎక్కడిక్కడ నిలదీసిన దృశ్యాలు.. మీ 14 నెలల పాలన



వైఫల్యాన్ని ఎత్తి చూపాయని అన్నారు.వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి, ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పాలిట అభయహస్తం కాదు, భస్మాసుర హస్తమని హరీశ్‌రావు మండిపడ్డారు. రోడ్డున పడ్డ నాగయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలారా.. ఆత్మహత్యలు పరిష్కారం కాదు. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ పార్టీపై కొట్లాడుదామని పిలుపునిచ్చారు. హక్కుగా రావాల్సిన పథకాలను సాధించుకుందామన్నారు. బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని.. ధైర్యం కోల్పోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని రాష్ట్ర ప్రజలకు భరోసానిచ్చారు.

## అది కాంగ్రెస్ నుంచి ఆశించడం తప్పే

(మొదటి పేజీ తరువాయి)



ప్రజల కళ్లకు గంతలు పాలించింది. ఇంతపెద్ద దేశంలో మాకు మూడోసారి అవకాశం దక్కిందంటే మా అభివృద్ధిని ప్రజలు అర్థం చేసుకున్నారు. బుజ్జగింపు రాజకీయాలకే ప్రాధాన్యం ఇచ్చారు. ప్రజల కళ్లకు గంతలు కట్టి తమ అధికారాన్ని కాపాడుకున్నారు. మా హయాంలో సమయమంతా దేశ ప్రగత కోసం వినియోగిస్తున్నాం. దేశంలో చివరి వ్యక్తికి సంక్షేమం అందించడం మా లక్ష్యం. నేషన్ ఫస్ట్ అనేది మా విధానం. సుదీర్ఘ సమయంపాటు దేశాన్ని కాంగ్రెస్ పాలించింది. దేశ ప్రజలందరికి సేవ చేసేందుకు మనం ఇక్కడున్నాం. అంతపెద్ద పార్టీ ఒక కుటుంబానికి పరిమితమైంది. అందుకే ఆ పార్టీలో సబ్ కా సాత్.. సబ్‌కా సాత్ వికాస్ సాధ్యం కాదు. పదేళ్లలో సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ మార్పును గమనిస్తున్నాం.ఎస్సీ,ఎస్టీలను బలోపేతం చేస్తున్నాం. ఓబీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇవ్వలేదు.భారత వికాస యాత్రలో మహిళల పాత్ర ఎంతో కీలకం. నారీశక్తి వందన్‌ను మొదటగా అమలు చేస్తూ ఈ కొత్త భవనాన్ని ప్రారంభించాం. బీఆర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఎప్పుడూ గౌరవించలేదు. అంబేద్కర్‌ను ఓడించేందుకే ప్రయత్నించింది. దేశంలో దివ్యాంగుల గురించి మిషన్ మోడ్‌లో పనిచేస్తున్నాం. దివ్యాంగుల కోసం ఎన్నో రకాల పథకాలు చేపట్టాం. ట్రాన్స్‌జెండర్స్ గౌరవంతో బతికేలా చర్యలు తీసుకున్నామని'అన్నారు.

## ముగిసిన సీఎల్పీ మీటింగ్..

(మొదటి పేజీ తరువాయి)



ఈ సభలకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీలను ఆహ్వానించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.. ఉదయం 11 గంటలకు ప్రారంభం అయిన ఈ సీఎల్పీ మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగింది. కాగా సీఎల్పీ సమావేశంలో ఆ పార్టీ నేతలు తీసుకున్న నిర్ణయాలపై అధికారికంగా ప్రకటన విడుదల చేయాల్సి ఉంది.

## పర్యావరణ హితానికే ఎలక్ట్రిక్ వాహనాలు

(మొదటి పేజీ తరువాయి)



ఐటీసీ కాకతీయ హోటల్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఈటో మోటార్స్ నుంచి ఫ్లిక్స్ బస్, ఏసీ ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ రాష్ట్రంలోని ఈవీ పాలసీ ప్రకారం, రోడ్డు టాక్స్, రిజిస్ట్రేషన్ టాక్స్ 2026 డిసెంబర్ 31 వరకు మినహాయింపు ఇచ్చినట్లు మంత్రి ప్రకటించారు.ఈ విధానం వల్ల కాలుష్యాన్ని తగ్గించడం, నగరంలో వాయు కాలుష్యాన్ని నియంత్రించడం సాధ్యమవుతుందని తెలిపారు. ఈటో మోటార్స్ ఫ్లిక్స్ బస్.. ఎలక్ట్రిక్ బస్సును మొదటిసారి తెలంగాణలో ప్రారంభించడం, రాష్ట్రంలో పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకుంటున్న కొత్త చర్యలకు నిదర్శనమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లుగా నగరంలోని ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చాలని, ఇతర వాహనాలను కూడా ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చడం లో ప్రభుత్వం సహకారం అందిస్తుందని చెప్పారు.వాహన సంస్థలు, వాహనదారులు రవాణా శాఖకి సంబంధించిన అన్ని నిబంధనలను పాటించాలని.. ఈవీ బస్సుల వినియోగం పెరిగితే, భవిష్యత్తులో మరిన్ని రకాల ఈవీ బస్సులు ప్రవేశపెట్టాల్సిన అవరసరం ఉందన్నారు. కులగణనపై అనుమానాల నివృత్తికి బలహీన వర్గాల బిడ్డగా బీసీ సంఘాలతో సమావేశానికి నేను సిద్ధమని, అందుకు రోడ్ మ్యాప్ ఇవ్వండని తెలిపారు. పార్టీ ఆలోచన.. అధికారుల పని తీరు మాకు తెలుసునని, ప్రజలను కన్ఫ్యూజ్ చేయకండని అన్నారు. కుల గణన మొదటి సారి చేసిందని.. దానికి న్యాయం జరగడానికి ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మా ఆలోచన, బలహీన వర్గాలకు న్యాయంచేయడమే అని పొన్నం స్పష్టం చేశారు.

### తెలంగాణ కేబినెట్ విస్తరణకు

## ముహూర్తం ఖరారు!

(మొదటి పేజీ తరువాయి)



సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు ఇంకో ఒకరిద్దరు నేతలు ఢిల్లీకి వెళ్లనున్నారు. రేపు(శుక్రవారం) ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, రాహుల్ గాంధీతో రాష్ట్ర నేతలు భేటీ కానున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలు, సామాజిక సమీకరణాల వారిగా ఆశావహుల జాబితాను ఇంఛార్జి మున్షీ.. సిద్ధం చేసింది.ప్రసుత్తం తెలంగాణ కేబినెట్‌లో సీఎం రేవంత్ రెడ్డితో కలిపి 12 మంది మంత్రులు ఉండగా.. మరో ఆరుగురికి కేబినెట్‌లో చోటు లభించాల్సి ఉంది. కేబినెట్ విస్తరణపై గత కొంత కాలంగా తీవ్ర చర్చ నడుస్తోంది. కానీ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటుతున్నా మంత్రివర్గ విస్తరణ జరగలేదు. ముఖ్యమైన హోం, విద్యా శాఖలు సీఎం రేవంత్ వద్దే ఉన్న సంగతి తెలిసిందే. మంత్రి పదవుల కోసం చాలా మంది సీనియర్ ఎమ్మెల్యేలు రేసులో ఉన్నారు.కాగా, సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరిగింది. ఈ భేటీకి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలు హాజరయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై చర్చించే అవకాశం ఉన్నట్టు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది.



# బంగ్లాదేశ్‌లో మళ్లీ హింస..

## మంటల్లో షేక్ హసీనా తండ్రి ఇల్లు దగ్ధం

**ఈ-కబురు,ఢాకా**

ఫిబ్రవరి 06 : బంగ్లాదేశ్‌లో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ఢాకాలో నిరసనకా రులు మరోసారి రెచ్చిపోయారు. దీంతో, హింస్మాత్మక పరిస్థితులు నెలకొ న్నాయి. తాజాగా మాజీ ప్రధాని షేక్ హసీనా తండ్రి, బంగ్లా వ్యవస్థాపక నాయకుడు షేక్ ముజిబుర్ రెహమాన్ ఇంటిని ఆందోళన కారులు ముట్టడి ంచి నిప్పటించారు. దీంతో, భారీగా ఆస్తి నష్టం జరిగినట్టు తెలుస్తోంది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.వివరాల ప్రకారం.. బంగ్లాదేశ్‌లో నిరసనకారులు మరోసారి ఆందోళనలకు దిగారు. బంగ్లాదేశ్‌లో అవామీ లీగ్ పార్టీని దేశం నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలో ఢాకాలో ఉన్న షేక్ ముజిబుర్ రెహమాన్ ఇంటిని ఆందోళనకారులు ముట్టడించారు. అనంతరం, ఆయన ఇంటిలోకి బలవంతంగా చొచ్చుకెళ్లిన నిరసనకారులు ఇంటిని ధ్వంసం చేశారు. ఈ దాడిలో భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్టు తెలుస్తోంది. ఇంటిని తగులబెట్టినట్టు కూడా స్థానిక మీడియాలో కథనాలు వెల్లడించింది.ఇదే సమయంలో మాజీ ప్రధాని హసీనాపై నమోదైన కేసులు, మైనారిటీలపై దాడులకు నిరసనగా అవామీ లీగ్ పార్టీ గురువారం నిరసనలు తెలపాలని పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలోనే హింస నెలకొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, రెహమాన్‌కు చెందిన ధన్మొండి 32 నివాసంపై గతంలోనూ దాడి జరిగింది. గతేడాది ఆగస్టు 5న అవామీ లీగ్ ప్రభుత్వ పతనం తరువాత కూడా ఇంటిపై దాడి చేసి అందులోని కొంత సామగ్రిని ధ్వంసం చేశారు. అయితే, షేక్ హసీనా బంగ్లాదేశీయులను ఉద్దేశించి ఆన్‌లైన్‌లో ప్రసంగం చేస్తున్న సమయంలోనే నిరసనకారులు రెచ్చిపోయారు. ఈ సందర్భంగా ఆమె స్పందిస్తూ.. ముహమ్మద్ యూనస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత పాలనకు వ్యతిరేకంగా ప్రతిఘటనను నిర్వహించాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. బుల్డోజర్‌తో లక్షలాది మంది అమరవీరుల ప్రాణాలను బలిగొని మనం సంపాదించిన జాతీయ జెండా, రాజ్యాంగం మరియు స్వాతంత్ర్యాన్ని నాశనం చేసే శక్తి వారికి ఇంకా లేదు. వారు ఒక భవనాన్ని కూల్చివేయవచ్చు, కానీ చరిత్రను కాదు. చరిత్ర తన ప్రతీకారం తీర్చుకుంటుందని కూడా వారు గుర్తుంచుకోవాలి అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉండగా.. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను స్వదేశానికి రప్పించడానికి అన్ని ప్రయత్నాలూ చేస్తున్నామని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం పేర్కొంది. ఈ విషయాన్ని దేశ హోం శాఖ సలహాదారు, విశ్రాంత లెఫ్టినెంట్ జనరల్ ఎండీ జహంగీర్ ఆలం చౌదరి బుధవారం తెలిపారు. బంగ్లాదేశ్ ప్రభుత్వ వ్యతిరేక నిరసనల్లో పెద్దఎత్తున హింస చెలరేగిన నేపథ్యంలో షేక్ హసీనా దేశాన్ని వీడి.. గతేడాది ఆగస్టు 5 నుంచి భారత్‌లో తల దాచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ (ఐసీటీ) హసీనాతోపాటు పలువురు మాజీ మంత్రులు, సలహాదారులు, మిలటరీ, సివిల్ అధికారులపై అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది. 'మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడిన ఆరోపణలపై ఐసీటీలో విచారణలో ఉన్న వారిని స్వదేశానికి తిరిగి తీసుకురావడానికి మేము ప్రయత్నిస్తున్నాం' అని చౌదరి తెలిపినట్లుగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న బీఎస్ఎస్ వార్తా సంస్థ ప్రకటించింది. 'దేశంలో ఉంటున్న వారిని అరెస్టు చేస్తున్నాం. హసీనా దేశంలో లేరు.. విదేశాల్లో ఉన్న వారిని ఎలా అరెస్టు చేస్తాం' అని ఆయన వ్యాఖ్యానించారు.

# ప్రీజం పబ్ కాల్పుల కేసు

## బత్తుల ప్రభాకర్ స్నేహితుడు అరెస్టు

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

గచ్చిబౌలి ఐటి కారిడార్ లోని ప్రీజం పబ్ వద్ద చోటుచేసుకున్న కాల్పుల ఘటనలో పోలీసులు మరొకరిని అరెస్టు చేశారు. అరెస్టు చేసేందుకు వెళ్లిన సిసిఎస్ పోలీసుల మీద కాల్పులు జరిపిన మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్ ను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించగా, ప్రభాకర్ స్నేహితుడిని సైతం పోలీసులు గురువారం అరెస్టు చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్న రంజిత్ ను అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్ కు తరలించారు. కాల్పులు జరిగిన రోజు రంజిత్ కారులో ప్రభాకర్ ను ప్రీజం పబ్ వద్ద వదిలి వెళ్లినట్లు తెలుసుకున్న పోలీసులు రంజిత్ ను అదుపులోకి తీసుకోగా పలు విషయాలు వెలుగు చూశాయి. ఆంధ్రప్రదేశ్ కు చెందిన రంజిత్ ఉద్యోగం నిమిత్తం నగరానికి వచ్చి సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. కాగా 2023లో బస్సులో నగరానికి వస్తున్న రంజిత్ కు అదే బస్సులో వస్తున్న బత్తుల ప్రభాకర్ పరిచయం అయ్యాడు. ఈ పరిచయం కాస్తా స్నేహంగా మారింది. తాను నివాసం ఉంటున్న ఇంట్లోనే ప్రభాకర్ కు రంజిత్ ఆశ్రయం కల్పించాడు. నార్సింగిలోని ఓ ఖరీదైన ప్లాట్లో అద్దెకు ఉంటున్న వీరు ఇంట్లో ఉన్న ఫర్నీచర్ మొత్తం అద్దెకు తీసుకువచ్చినట్లు తేలింది. రంజిత్ తనపేరు మీద ఉన్న బ్యాంకు ఖాతాలతో బత్తుల ప్రభాకర్ లావాదేవీలు నిర్వహించుకునేందుకు సహకరించాడు. ప్రభాకర్ మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అనే విషయం తెలిసే రంజిత్ అతనికి సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. ఏ విధంగానూ పోలీసులు తన ఆచూకీ కనిపెట్టకుండా జాగ్రత్త పడే ప్రభాకర్ గత సంవత్సర కాలంగా రంజిత్ బ్యాంకు అకౌంటు, మొబైల్ వ్యాలెట్లను, డెబిట్ కార్డులను ఉపయోగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో పాటు బీహార్ లో ఆయుధాలు కొనుగోలు చేసేందుకు బత్తుల ప్రభాకర్ కు రంజిత్ సహకరించినట్లు తెలుస్తుంది. ప్రభాకర్ తో పాటు రంజిత్ సైతం బీహార్ వెళ్లినట్లు విచారణలో తేలింది. దీంతో రంజిత్ ను ఈ కేసులో ఏ2గా గురువారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. దీంతో పాటు ఆయుధాల కొనుగోలులో సహకరించిన మరో స్నేహితుడు రవి పరారీలో ఉండగా, బీహార్ లో ప్రభాకర్ కు ఆయుధాలు సమకూర్చిన అన్న కోసం పోలీసులు గాలిస్తున్నారు.



# ట్రంప్ వార్నింగ్..

## ప్రభుత్వ ఉద్యోగాలకు రాజీనామా చేసేందుకు క్యూ

**ఈ-కబురు,వాషింగ్టన్**

ఫిబ్రవరి 06 : 'ఇంటి నుంచి పనిచేయడం కాదు. ఆఫీస్‌కు వస్తారా? ప్రభుత్వ ఉద్యోగాలకు రాజీనామా చేస్తారా?. ఆఫీసుకు వచ్చి పని చేయండి. లేదంటే ఫిబ్రవరి 6 తారీఖులోపు రాజీనామా చేయండి. రాజీ నామా చేసిన ఉద్యోగులకు బైఅవుట్ చెల్లిస్తాం' అం టూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 20లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు అల్టిమేట్టం జారీ చేశా రు. దీంతో ట్రంప్ ఇచ్చిన డెడ్‌లైన్ గడువు ముగియ నున్న తరుణంలో వేలాది మంది ఉద్యోగులు రాజీనా మా చేసేందుకు క్యూ కట్టినట్లు తెలుస్తోంది. అమెరికాలో 2.3 మిలియన్ల ప్రభుత్వ ఉద్యోగుల్లో సుమారు 40వేల మంది తమ ప్రభుత్వ ఉద్యోగాలకు రాజీనామా చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. వారందరూ ట్రంప్ ఇచ్చే బైఅవుట్ ప్యాకేజీకి సిద్ధపడి రాజీనామా చేసినట్లు వాషింస్టన్ పోస్ట్ తెలిపింది. వృథా ఖ ర్చులను తగ్గించడంతో పాటు ప్రభుత్వ వ్యవస్థల్లో స మూల మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా డిపార్ట్ మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషి యెన్సీ (డొజ్) ఏర్పా టు చేస్తున్నట్లు ప్రకటించారు. డోజ్ బాధ్యతల్నిబిలియ నీర్ ఎలాన్‌మస్క్‌కు బాధ్య తల్ని అప్పగించారు. అధ్య క్షునిగా బాధ్యతలు చేపట్టి న ట్రంప్ డోజ్ తీసుకునే నిర్ణయాలకు అనుగుణంగా ఆదేశాలు జారీచేస్తూ వస్తున్నారు.

# ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన వాటర్ ట్యాంకర్

## ఒకరు మృతి

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

మితిమీరిన వేగంతో దూసుకు వచ్చిన వాటర్ ట్యాంకర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొ ట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. గచ్చి బౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచే సుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... ఖమ్మం జిల్లా కొల్లూరు మండలం చెన్నూరుకు చెందిన పి.గోపాలక్రిష్ణ(33) గత ఐదేళ్ల క్రితం నగ రానికి వలస వచ్చి కూలిపని చేసుకు ంటూ గౌలిదొడ్డి కేశవనగర్ లో నివాసం ఉంటున్నాడు. గతకొన్ని రోజుల క్రితం డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ గోపాలక్రిష్ణ పోలీసులకు దొరికిపోవడంతో కేసు నమోదు చేశారు. ఈ కేసు విషయమై గురువారం శ్రీకాంత్(30) అనే వ్యక్తిని తీసుకొని కూకట్ పల్లి కోర్టుకు వెళ్లి తన టివిఎస్ మోపెడ్ మీద తిరిగి వస్తున్నాడు. మజీద్ బండ మీదుగా గౌలిదొడ్డి వైపు వస్తున్న గోపాలక్రిష్ణ మోపెడ్ ను మజీద్ బండ సమీపంలో వెనుక నుంచి వేగంగా దూసుకువచ్చిన వాటర్ ట్యాంకర్ (టిఎస్ 07 యు6710) ఢీకొట్టింది. ఈ ప్రమాద ంలో తీవ్ర గాయాలైన గోపాలక్రిష్ణ అక్కడి కక్కడే మృతిచెందగా, శ్రీకాంత్ కు తీవ్ర గాయాలయ్యాయి.


# హైటెక్ సిటీలో రహదారుల పక్కన బెల్టుషాపులు

- **ఉదయం 6 గంటల నుంచే మద్యం విక్రయాలు**
- **రాత్రి వేళల్లో తోపుడు బండ్లు,గుడిసెల్లో అమ్మకాలు**
- **దాడులు చేసి పోలీసులకు అప్పగించిన జీహెచ్ఎంసీ సిబ్బంది**

**ఈ-కబురు, శేరిలింగంపల్లి :**

హైటెక్ సిటీ ఏటీఏం సెంటర్లకు వేదికగా మారుతుంది.. ఏటీఏం అంటే ఎనీ టైమ్ మనీ కాదు... ఎనీ టైమ్ మద్యం సెంటర్లు...

అర్ధరాత్రి ఒంటి గంటైనా... తెల్లవారుజామున 6 గంటలైనా... మందుబాబులకు మద్యం అందుబాటులో ఉంటుంది. ఫుట్ పాత్ ల మీద ఉండే తోపుడు బండ్లు, రోడ్ల పక్కన ఉండే గుడిసలే బెల్టుషాపుల అవతారం ఎత్తుతున్నాయి. కొండాపూర్ లోని ఓ ప్రధాన రహదారి పక్కన తోపుడు బండి మీద మద్యం విక్రయిస్తూ, పక్కనే ఉన్న గుడిసెల్లో బెల్టుషావు నిర్వహిస్తున్నారు. ఉదయం 6 గంటల నుంచే మందుబాబులకు మద్యం అందుబాటులో ఉంచి విక్రయాలు చేపడుతున్నారు. రహదారి పక్కన ఉన్న ఈ బెల్టుషాపుల మీద పిర్యాదు అందుకున్న జీహెచ్ఎంసీ సిబ్బంది బెల్టు షాపులను గుర్తించి గచ్చిబౌలి పోలీసులకు సమాచారం అంది ంచారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని 92 మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు ఓ మహిళను అదుపు లోకి తీసుకొని కేసు నమోదు చేశారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబం ధించిన వివరాలు ఇలా ఉన్నాయి... కొండాపూర్ జెవిజి హిల్స్ రహదారికి ఆనుకొని ఇళ్ల మధ్య, రహదారి ఫుట్ పాత్ మీద పగలు, రాత్రి తేడా లేకుండా మద్యం విక్రయాలు చేపడుతుం డడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్థానికు లు జీహచ్ఎంసీ అధికారులకు పిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ హెల్త్ ఆఫీసర్ శ్రీకాంత్ గురువారం తెల్లవారు జామున 6 గంటల ప్రాంతంలో తనిఖీకి వెళ్లారు. జెవిజి హిల్స్ రహదారి ఫుట్ పాత్ మీద ఉన్న తోపుడు బండిలో 10 విస్కీ క్వార్టర్ సీసాలు లభించాయి. దీంతో వాటిని అధికా రులు ధ్వంసం చేశారు.



అనంతరం రాజరాజశ్వర కాలనీ రహదారికి ఆనుకొని ఓ గుడిసెలో సైతం మద్యం విక్రయాలు చేపడుతున్నారని సమా చారం అందుకున్న జీహెచ్ఎంసీ సిబ్బంది అక్కడికి వెళ్లి చూడగా, రహదారికి ఆనుకొని ఉన్న గుడిసెలో వివిధ బ్రాండ్లకు చెందిన 92 విస్కీ మద్యం క్వార్టర్ సీసాలు లభించాయి. గుడిసెలో ఓ వైపు సిట్టింగ్ ఏర్పాటు చేయగా, ఉదయం 6 గంటలకే మం దుబాబులు మద్యం సేవిస్తూ కనిపిం చారు. దీంతో డిహెచ్ ఓ శ్రీకాంత్ డయల్ 100 ద్వారా గచ్చిబౌలి పోలీసులకు సమాచారం అందించా డు. సంఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు 92 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని బెల్టుషావు నిర్వహిస్తున్న మహిళను అదుపులోకి తీసుకున్నారు. ఈమేరకు గచ్చిబౌలి పోలీసులు సదరు మహిళ మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# చంద్రుడిపై ఢీకొన్న గ్రహశకలం..

## 130 అణుబాంబుల కంటే తీవ్రమైన పేలుడు

**ఈ-కబురు,న్యూఢిల్లీ**

ఫిబ్రవరి 06 : చంద్రుడి దక్షిణ భాగం (ఫార్ సైడ్)లో విస్తారమైన రెండు లోయలు ఉన్నట్టు లూనార్ అండ్ ప్లానెటరీ ఇన్‌స్టిట్యూట్ (ఎల్‌పీఐ) శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఎన్నో ఏండ్ల క్రితం ఓ గ్రహశకలం గంటకు దాదాపు 55 వేల కిలోమీటర్ల వేగంతో జాబిల్లి ఉపరితలాన్ని ఢీకొనడం వల్ల ఈ లోయలు ఏర్పడ్డాయని, ఆ భారీ పేలుడుతో వెలువడిన శక్తి ఒకేసారి 130 అణుబాంబులు పేలడం ద్వారా వెలువడే శక్తి కంటే అధికమైనదని ప్రకటించారు. గ్రహవ్యవస్థ కల్లోలంగా ఉన్న సమయంలో గ్రహశకలాలు, తోకచుక్కలు ఢీకొని భూమి, చంద్రుడు తిరిగి పైకి వస్తున్నప్పుడు ఈ లోయలు ఏర్పడ్డాయని, ఇవి అమెరికాలోని గ్రాండ్ కాన్యన్ అంత వెడల్పు, లోతు ఉన్నాయని తెలిపారు. వీటిలో 'వల్లిస్ ప్లాంక్' అనే లోయ 280 కి.మీ (174 మైళ్ల) పొడవు, 3.5 కి.మీ (2.2 మైళ్ల) లోతు, 'వల్లిస్ ష్రింగర్' అనే మరో లోయ 270 కి.మీ (168 మైళ్ల) పొడవు, 2.7 కి.మీ (1.7 మైళ్ల) లోతు ఉన్నట్టు తమ అధ్యయనంలో తేలిందని వివరించారు.



ఈ అధ్యయన వివరాలు 'జర్నల్ నేచర్ కమ్యూనికేషన్స్'లో ప్రచురితమయ్యాయి. గతంలో ఓ గ్రహశకలం లేదా తోకచుక్క చంద్రుడి దక్షిణ ధృవంలో ఉన్న మాలా పెర్ట్, మౌటన్ పర్వత శిఖరాల మీదుగా దూసుకొచ్చి జాబిల్లిని ఢీకొన్నదని, దీంతో ఎగసిపడిన శిథిలాలు గంటకు దాదాపు 3,600 కి.మీ (2,237 మైళ్ల) వేగంతో చంద్రుడి ఉపరితలంపై పడటంతో ఈ లోయలు ఏర్పడ్డాయని ఈ అధ్యయన పత్రం ప్రధాన రచయిత డేవిడ్ క్రింగ్ పేర్కొన్నారు. అమెరికాలో గ్రాండ్ కాన్యన్ ఏర్పడేందుకు మిలియన్ల సంవత్సరాలు పట్టినప్పటికీ చంద్రుడిపై ఈ రెండు లోయలు 10 నిమిషాల్లోపే ఏర్పడ్డాయని స్పష్టం చేశారు. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ 'నాసా'కు చెందిన రోబోటిక్ లూనార్ రికనైసెన్స్ ఆర్బిటర్ స్పేస్‌క్రాఫ్ట్ సేకరించిన సమాచారాన్ని ఉపయోగించుకుని ఈ లోయలను గుర్తించినట్టు తెలిపారు.

# మారిన జొమాటో పేరు: సీఈఓ ట్వీట్ వైరల్

ప్రముఖ ఫుడ్ అండ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో గురువారం (ఫిబ్రవరి 6) కంపెనీ పేరును “ఎటర్నల్”గా మారుస్తున్నట్లు తెలిపింది. దీనికి సంబంధించి ఓ కొత్త లోగోను ఆవిష్కరించింది. ఈ మేరకు కంపెనీ సీఈఓ దీపిందర్ గోయల్ వాటాదారులకు ఓ లేఖ రాశారు. మేము బ్లింకిట్‌ను కొనుగోలు చేసినప్పుడు.. కంపెనీ లేదా బ్రాండ్/యాప్ మధ్య తేడాను గుర్తించడానికి ‘ఎటర్నల్’ %ళి%జోమాటోకు బదులుగా ఉపయోగించడం ప్రారంభించాము. ఇప్పుడు అధికారికంగా వెల్లడిస్తున్నామని అన్నారు. ఇకపై జొమాటో లిమిటెడ్.. ఎటర్నల్ లిమిటెడ్ అవుతుంది. అయితే జొమాటో బ్రాండ్ లేదా యాప్ పేరులో అటువంటి మార్పు ఉండబోదని పేర్కొన్నారు. వెబ్‌సైట్ కూడా జొమాటో.కామ్ నుంచి ఎటర్నల్.కామ్ అవుతుంది. దీనికి వాటాదారుల ఆమోదం కూడా లభించిందని అన్నారు. ఎటర్నల్‌లో నాలుగు ప్రధాన వ్యాపారాలు ఉంటాయి. అవి ఫుడ్ డెలివరీ వర్టికల్ జొమాటో, క్విక్-కామర్స్ యూనిట్ బ్లింకిట్, లైవ్ ఈవెంట్స్ బిజినెస్ డిస్ట్రిక్ట్, కిచెన్ సప్లైస్ యూనిట్ హైపర్‌ప్యూర్.





# కొత్త బిజినెస్‌లోకి అనన్య బిర్లా
## ఇషా అంబానీకి పోటీ!?

**అందానికి ప్రాధాన్యత ఇచ్చేవారి సంఖ్య విపరీతంగా పెరిగిపోతున్న తరుణంలో.. చాలామంది ఈ రంగంలో పెట్టుబడులు పెట్టడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ జాబితాలోకి ఇప్పుడు భారతీయ ధనవంతులలో ఒకరు.. ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ ‘కుమార్ మంగళం బిర్లా’ పెద్ద కుమార్తె ‘అనన్య బిర్లా’ చేరనున్నారు. ఈమె బ్యూటీ అండ్ పర్సనల్ కేర్ వ్యాపారంలోకి అడుగుపెడుతున్నారు.**

ఫిబ్రవరి 5న, అనన్య బిర్లా ఒక బ్యూటీ బ్రాండ్‌ను ప్రారంభించాలనే తన ప్రణాళికలను వెల్లడించింది. ఇది టాటాస్, హిందుస్తాన్ యూనిలీవర్ , లోరియల్ వంటి వాటితో పాటు ఇషా అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ రిటైల్ ‘తిరా’కు కూడా పోటీ ఇవ్వనున్నట్లు సమాచారం.

భారతదేశంలో అందానికి సంబంధించిన ఉత్పత్తుల వినియోగం పెరుగుతోంది. కాబట్టి ఈ రంగం ఏటా 10-11 శాతం వృద్ధిని నమోదు చేస్తోంది. ఇది 2028 నాటికి 34 బిలియన్ డాలర్లకు చేరుకునే అవకాశం ఉందని అంచనా. దీనిని దృష్టిలో ఉంచుకుని మేకప్, సువాసనలతో సహా అన్ని విభాగాలలో వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని.. దశలవారీగా తమ వ్యాపారం ప్రారంభమవుతుందని అనన్య బిర్లా వెల్లడించారు.



అనన్య బిర్లా ప్రారంభించనున్న వెంచర్ పేరు, అది ఏ బ్రాండ్స్ అందిస్తుందనే విషయాలు అధికారికంగా వెల్లడికాలేదు. ప్రపంచ స్థాయి ఉత్పత్తులను భారత మార్కెట్‌కు తీసుకురావడం లక్ష్యంగా ఈ వెంచర్ ప్రారంభించే అవకాశం ఉంది. అయితే ఈమె ప్రారంభించనున్న వ్యాపారానికి బాలీవుడ్ నటి ‘జాన్వీ కపూర్’ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించే అవకాశం ఉందని సమాచారం.

అనన్య బిర్లా

అనన్య బిర్లా.. ఆదిత్య బిర్లా గ్రూప్ అధినేత, దేశంలో అత్యంత సంపన్నుల్లో ఒకరైన కుమార మంగళం బిర్లా కుమార్తె. సాంప్రదాయ వ్యాపారాలను విడిచిపెట్టి తనకంటూ సొంత మార్గాన్ని ఎంచుకుంది. ఒక్క బిజినెస్‌లోనే కాకుండా వివిధ రంగాల్లో రాణిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఈమె కేవలం వ్యాపారవేత్త మాత్రమే కాదు.. సింగర్, రైటర్ కూడా.

అనన్య బిర్లా ముంబైలోని అమెరికన్ స్కూల్ ఆఫ్ బాంబేలో ప్రాథమిక విద్య పూర్తి చేసింది. ఆ తరువాత యూకేలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఉన్నత చదువులు చదివింది. చదువు పూర్తయిన తరువాత ప్రారంభించిన ‘స్వతంత్ర మైక్రోఫైనాన్స్’ సంస్థ గ్రామీణ ప్రాంతాల్లోని పేద, అల్పాదాయ వర్గాలు, మహిళా పారిశ్రామికవేత్తలకు ఆర్థిక సేవలను అందిస్తోంది. ఈ సంస్థకు ఆమె సీఈవోగా కూడా ఉన్నారు. అలాగే క్యూరోకార్టే అనే లగ్జరీ ఈ-కామర్స్ సంస్థను కూడా ఆమె ప్రారంభించారు. హస్త కళాకృతులు, శిల్పకళా ఉత్పత్తులను ఈ సంస్థ ప్రపంచవ్యాప్తంగా విక్రయిస్తోంది.

స్వతంత్ర మైక్రోఫిన్

అనన్య బిర్లా తన 17ఏళ్ల వయసులోనే.. మైక్రో లెండింగ్ కంపెనీ ‘స్వతంత్ర మైక్రోఫిన్’ ప్రారంభించింది. ఈ సంస్థ ఇప్పుడు దేశంలోని రెండో అతిపెద్ద ఎన్‌బీఎఫ్‌సీ ఎంఎఫ్ఐగా రికార్డ్ సృష్టించింది. అంతే కాకుండా ఈమె ఏఐ ప్లాట్‌ఫామ్ బీటా వెర్షన్‌ను కూడా ప్రారంభించింది. ఇప్పుడు ముచ్చటగా మూడో వెంచర్ ప్రారభించడానికి సిద్ధమైంది.



# మళ్ళీ నష్టాల్లోకి దేశీయ స్టాక్ మార్కెట్లు

గురువారం ఉదయం స్థిరంగా మొదలైన దేశీయ స్టాక్ మార్కెట్లు.. ట్రేడింగ్ ముగిసే సమయానికి నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 213.12 పాయింట్లు లేదా 0.27 శాతం నష్టపోయి 78,058.16 వద్ద, నిఫ్టీ 92.95 పాయింట్లు లేదా 0.39 శాతం నష్టపోయి 23,603.35 వద్ద నిలిచాయి. సిప్లా, అదానీ పోర్ట్స్, ఇన్ఫోసిస్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబరేటరీస్ వంటి కంపెనీలు లాభాలను చవి చూశాయి. ట్రెంట్, భారత్ ఎలక్ట్రానిక్స్, భారతి ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ వంటి సంస్థలు నష్టాల జాబితాలోకి చేరాయి.

# ఉద్యోగాలపై ఏఐ ప్రభావం..

ఉద్యోగ కోతలపై కృత్రిమ మేధ (ఏఐ), వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల ప్రభావం ఎలా ఉందో ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణమూర్తి తన అభిప్రాయాలు పంచుకున్నారు. కృత్రిమ మేధ వల్ల కొంతమేరకు నిరుద్యోగం పెరుగుతోందని నారాయణమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. ఓ మీడియా సంస్థ ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఐ ప్రభావంపై జరిగిన చర్చలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏఐను ముప్పుగా కాకుండా ఒక అవకాశంగా చూడాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

కృత్రిమ మేధ-ఉద్యోగ నష్టాలు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాస్తవానికి చాలా పనులను ఆటోమేట్ చేస్తోందని మూర్తి చెప్పారు. దాంతో చాలామంది ఉద్యోగాలు కోల్పోతున్నారని తెలిపారు. అయితే ఇది కొత్త అవకాశాలను సృష్టించడానికి, మానవ ఉత్పాదకతను పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉందని అంగీకరించారు. 1970ల్లో కంప్యూటర్-ఎయిడెడ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ సాధనాలను ప్రవేశపెట్టిన సమయంలో కూడా పెద్ద ఎత్తున ఉద్యోగాలు కోల్పోవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయని చెప్పారు. కానీ ఈ సాధనాలు డెవలపర్లకు మరింత క్లిష్టమైన సమస్యలను పరిష్కరించడానికి వీలు కల్పించాయన్నారు. ఉత్పాదకతను పెంచడానికి మానవులు, యంత్రాలు కలిసి పనిచేసే సహాయక సాంకేతికతగా కృత్రిమ మేధను పరిగణించాలని మూర్తి అన్నారు. అటానమస్ డ్రైవింగ్, ప్రమాదకర వాతావరణంలో యంత్రాలను ఆపరేట్ చేయడం, కచ్చితమైన పరికరాలతో రిమోట్ సర్జరీ వంటి వాటికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రయోజనకరంగా ఉంటుందని హైలైట్ చేశారు. కృత్రిమ మేధను ఉపయోగించడం ద్వారా మానవులు మరింత సృజనాత్మక, సంక్లిష్టమైన పనులపై దృష్టి పెట్టవచ్చని చెప్పారు. ఇది ఉద్యోగుల నైపుణ్యాల పెరుగుదలకు దారితీస్తుందని తెలిపారు.

ఏఐ ఇన్నోవేషన్‌లో భారత్ పాత్ర



కృత్రిమ మేధ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం, నూతన ఆవిష్కరణలు చేయడంలో భారత్ సామర్థ్యంపై మూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇతర ప్రాంతాల్లో అభివృద్ధి చెందిన సాంకేతికతలను అవలంబించడమే కాకుండా ప్రపంచ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగానికి దోహదపడే స్థాయికి దేశం పురోగమించిందని అభిప్రాయపడ్డారు. కృత్రిమ మేధను స్వీకరించి కొత్త టెక్నాలజీల్లో పెట్టుబడులు పెట్టాలని యువతను కోరారు.

# ఎక్కువ మైలేజ్ కోసం.. బెస్ట్ సీఎన్‌జీ కార్లు

ఇండియన్ మార్కెట్లో పెట్రోల్, ఎలక్ట్రిక్ కార్లకు మాత్రమే కాకుండా %జచీ+% కార్లకు కూడా డిమాండ్ పెరుగుతోంది. ఎందుకంటే సాధారణ పెట్రోల్ కారు కంటే సీఎన్‌జీ కారు కొంత ఎక్కువ మైలేజ్ అందిస్తుంది. ఈ కారణంగానే చాలామంది వీటిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని పలు కంపెనీలు.. తమ వాహనాలను సీఎన్‌జీ రూపంలో లాంచ్ చేస్తున్నాయి. ఈ కథనంలో రూ. 9 లక్షల కంటే తక్కువ ధర వద్ద లభించే సీఎన్‌జీ కార్లను గురించి తెలుసుకుందాం.

**మారుతి సుజుకి ఫ్రాంక్స్ సీఎన్‌జీ:** మార్కెట్లో లాంచ్ అయిన అతి తక్కువ కాలంలోనే.. కంపెనీ తన ఫ్రాంక్స్ కారును సీఎన్‌జీ రూపంలో లాంచ్ చేసింది. చూడటానికి సాధారణ కారు మాదిరిగా ఉన్నప్పటికీ.. ఇందులో కొన్ని కాస్మొటిక్ అప్డేట్స్ కనిపిస్తాయి. ఈ కారు ధర రూ. 8.46 లక్షలు (ఎక్స్ షోరూమ్). ఇందులో 1197 సీసీ ఇంజిన్ 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌తో లభిస్తుంది. ఇది 28.51 కిమీ/కేజీ మైలేజ్ అందిస్తుంది.

**టాటా పంచ్ సీఎన్‌జీ:** భారతదేశంలో అత్యంత సురక్షితమైన కార్ల జాబితాలో ఒకటి, ఎక్కువ అమ్ముడైన మైక్రో ఎస్‌యూవీ టాటా పంచ్. ఇది మార్కెట్లో పెట్రోల్, ఎలక్ట్రిక్, సీఎన్‌జీ రూపాల్లో అందుబాటులో ఉంది. సేఫ్టీలో 5 స్టార్ రేటింగ్ సాధించిన ఈ టాటా పంచ్ సీఎన్‌జీ 26.99 కిమీ / కేజీ మైలేజ్ అందిస్తుంది. దీని ధర రూ. 7.23 లక్షలు (ఎక్స్-షోరూమ్). ధర అనేది ఎంచుకునే వేరియంట్ మీద ఆధారపడి ఉంటుంది.

**హ్యుందాయ్ ఎక్స్‌టర్ ఎస్ సీఎన్‌జీ:** రూ. 9 లక్షల కంటే తక్కువ ధరలో లభించే బెస్ట్ సీఎన్‌జీ కార్లలో.. హ్యుందాయ్ ఎక్స్‌టర్ ఎస్ సీఎన్‌జీ కూడా ఉంది. దీని ధర రూ. 8.43 లక్షలు. ఇది 27.1 కిమీ / కేజీ మైలేజ్ అందిస్తుంది. మార్కెట్లో ఈ కారు మంచి అమ్మకాలతో ముందుకు దూసుకెళ్తోంది. డిజైన్, ఫీచర్స్ పరంగా ఇది దాని మునుపటి మోడల్ మాదిరిగానే ఉంటుంది. మైలేజ్ సాధారణ మోడల్ కంటే కొంత ఎక్కువ.





# ..ఊగిపోయిన దేవీశ్రీ, చందు

అక్కినేని హీరో నాగచైతన్య ప్రస్తుతం తండేల్ మూవీతో ప్రేక్షకుల ముందుకొస్తున్నారు. శోభితతో పెళ్లి తర్వాత వస్తోన్న తొలి చిత్రం కావడంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. చందు మొండేటి డైరెక్షన్‌లో వస్తోన్న ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇప్పటికే రిలీజైన తండేల్ మూవీ ట్రైలర్, సాంగ్స్‌కు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. మత్స్యకార బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కించిన ఈ చిత్రంలో నేచురల్ బ్యూటీ సాయిపల్లవి హీరోయిన్‌గా నటించింది. అయితే ఈ మూవీ రిలీజ్‌కు ముందు దర్శకుడు చందు, మ్యూజిక్ డైరెక్టర్ దేవీశ్రీ ప్రసాద్ తండేల్‌ను వీక్షించారు. సినిమా ఫైనల్ కాపీ చూసిన దేవీశ్రీ, చందు డ్యాన్స్‌తో అదరగొట్టారు. హైలెస్సా హైలెస్సా అంటూ సాంగే పాటకు స్టెప్పులు వేశారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తండేల్ సినిమా ఫర్‌ఫెక్ట్‌గా రావడంతో సంతోషంతో డ్యాన్స్ చేశారు. దీంతో తండేల్ సూపర్ హిట్ కావడం ఖాయమని ఫ్యాన్స్‌తో పాటు మేకర్స్ కూడా ధీమా వ్యక్తం చేస్తున్నారు.మత్స్యకార బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ చిత్రాన్ని రియల్ స్టోరీ ఆధారంగా తెరకెక్కించారు. గుజరాత్‌లో చేపల వేటకు వెళ్లిన కొందరు శ్రీకాకుళం మత్స్యకారులను పాకిస్తాన్ కోస్ట్ గార్డ్స్ చేతికి చిక్కడం.. ఆ తర్వాత జరిగిన పరిణామాలతో తండేల్ మూవీని రూపొందించారు. నిజజీవితంలో జరిగిన కథ కావడంతో తండేల్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అంతే కాకుండా శోభితతో నాగచైతన్య పెళ్లి తర్వాత వస్తోన్న మొదటి చిత్రం కావడం మరో విశేషం. ఏదేమైనా చైతూ ఖాతాలో హిట్టా? సూపర్ హిట్టా? అనేది మరికొద్ది గంటల్లో తేలనుంది.

## తెలంగాణలో తండేల్ షోలు.. అంత బెనిఫిట్ వద్దన్న అల్లు అరవింద్



నాగచైతన్య హీరోగా వస్తోన్న తండేల్ చిత్ర టికెట్ ధరలపై టాలీవుడ్ నిర్మాత అల్లు అరవింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో టికెట్ ధరల పెంపు కోసం ప్రభుత్వాన్ని సంప్రదించలేదని అన్నారు. ఏపీలో మాత్రమే తండేల్ టికెట్ ధరల పెంపు కోసం అడిగామని తెలిపారు. తెలంగాణలో తండేల్ బెనిఫిట్ షోలు లేవని.. అంత బెనిఫిట్ కూడా వద్దని ఆసక్తికర కామెంట్స్ చేశారు. తెలంగాణ మల్టీప్లెక్స్‌ల్లో రూ.295, రూ. 395 టికెట్ ధరలు ఇప్పటికే పెరిగి ఉన్నాయని అల్లు అరవింద్ తెలిపారు.అల్లు అరవింద్ మాట్లాడుతూ.. 'ఆంధ్రప్రదేశ్‌లోనే సినిమా టికెట్ ధరలు తక్కువగా ఉన్నాయి. అందుకే అక్కడ టికెట్ ధరలు రూ.50 పెంచమనే ఏపీ ప్రభుత్వాన్ని అడిగాం. తెలంగాణలో టికెట్ ధరల పెంపు కోసం ప్రభుత్వాన్ని అడగలేదు. ఎందుకంటే ఇక్కడ ఇప్పటికే టికెట్ ధరలు రూ.295, రూ. 395 పెరిగి ఉన్నాయి. తండేల్ సినిమాకు తెలంగాణలో ఎలాంటి బెనిఫిట్ షోలు లేవు. అంత బెనిఫిట్ కూడా మాకొద్దు. ఈ సినిమాకు అనుకున్న దానికంటే ఎక్కువ ఖర్చయింది. మా వాసు, కొంతమంది నా దగ్గరకు వచ్చి ఈ సినిమాను ఏరియాల వారీగా అమ్మేద్దామని అడిగారు. కానీ నేను సినిమా చూశాక మనమే విడుదల చేద్దామని చెప్పా' అని అన్నారు.




# లేడీ గెటప్‌లో మాస్ కా దాస్..

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన తాజా చిత్రం లైలా. ఈ మూవీ లేడీ పాత్రలో అభిమానులను అలరించనున్నాడు మన యంగ్ హీరో. రామ్ నారాయణ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ప్రేమికుల దినోత్సవం రోజున థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే రిలీజైన పాటలకు ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఈ నేపథ్యంలో ఫ్యాన్స్‌కు మరో అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. హైదరాబాద్‌లోని ఏఏఏ సినిమాస్‌లో లైలా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో విశ్వక్ సేన్ సరసన ఆకాంక్ష శర్మ హీరోయిన్‌గా నటించింది.

ట్రైలర్ చూస్తే అభిమానులకు ఫుల్ రొమాంటిక్ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్ ఖాయంగా కనిపిస్తోంది. లేడీ గెటప్‌లో విశ్వక్ సేన్ నటన అద్భుతమైన ఫర్మామెన్స్‌తో ఆకట్టుకున్నాడు. ఈ ఫిబ్రవరి 14న రిలీజ్ కానున్న ఈ సినిమా ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఫ్యాన్స్‌ను అలరించనుంది. సోనూ మోడల్‌గా మాస్ కా దాస్ అభిమానులకు లవర్స్ డే రోజున అదిరిపోయే ట్రీట్ ఇవ్వనున్నారు. ఇంకేందుకు ఆలస్యం లైలా కోసం వెయిట్ చేస్తున్న మజ్నులంతా ట్రైలర్ చూసేయండి.



## అవార్డ్స్ విషయంలో 'ఫిలిం ఛాంబర్' కీలక నిర్ణయం




తెలుగు సినిమా పుట్టిన రోజు సందర్భంగా తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతి సంవత్సరం ఛాంబర్ నుంచి అవార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ఉత్తమ ప్రతిభ చూపిన నటీనటులతో పాటు ఉత్తమ చిత్రాలను గుర్తించి వారికి అవార్డ్స్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమం ఇక నుంచి తెలుగు సినిమా పుట్టిన రోజు నాడు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 6న ఈ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించాలని తీర్మానించారు. ప్రభుత్వం ఇచ్చే అవార్డులతో పాటు ఫిల్మ్ ఛాంబర్ నుంచి కూడా అవార్డులు ఉంటాయని తెలిపారు. తెలుగు సినిమా పుట్టినరోజున ప్రతి నటీనటుల ఇంటిపై, థియేటర్ల వద్ద ప్రత్యేకంగా జెండా ఆవిష్కరణ జరగాలని పేర్కొన్నారు. ఈ జెండా రూపకల్పన బాధ్యతను పరుచూరి గోపాలకృష్ణకు ఫిల్మ్ ఛాంబర్ అప్పగించంది. తెలుగులో మొట్ట మొదట రిలీజైన మూవీ 'భక్త ప్రహ్లాద' అని తెలిసిందే.. 1932 ఫిబ్రవరి 6న ఆ మూవీ విడుదల కావడంతో ఆ రోజు నుంచి తెలుగు సినిమా పుట్టినరోజుగా టాలీవుడ్ జరుపుకుంటుంది. 24 క్రాఫ్ట్ కి సంబంధించిన టెక్నిషియన్స్ అందరూ ఈ వేడుకలలో పాల్గొంటారు.

# మహేశ్ మూవీలో విలన్?



మహేశ్‌బాబు మూవీలో విలన్‌గా నటించనున్నారట ప్రియాంకా చోప్రా. మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో ఓ భారీ ఫారెస్ట్ అడ్వెంచరస్ యాక్షన్ ఫిల్మ్ రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాలో ప్రియాంకా చోప్రా ఓ కీలక పాత్రకు ఎంపికయ్యారనే వార్తలు ప్రచారంలో ఉన్నాయి. ఇటీవల ప్రియాంకా చోప్రా హైదరాబాద్ రావడం, కొన్ని రోజులు ఇక్కడే ఉండటం వంటి అంశాలు ఈ మూవీలో ఆమె భాగమయ్యారనే విషయాన్ని పరోక్షంగా స్పష్టం చేస్తున్నట్లుగా ఉన్నాయి. కాగా ఈ మూవీలో ప్రియాంకా చోప్రా హీరోయిన్‌గా నటిస్తున్నారనే టాక్ తెరపైకి వచ్చింది. కానీ ఆమె చేయనున్నది హీరోయిన్ రోల్ కాదని, నెగటివ్ షేడ్స్ ఉన్న విలన్ రోల్ చేయనున్నారనే టాక్ వినిపిస్తోంది. ఈ విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. ఇక ఇటీవల మహేశ్%-%ప్రియాంక పాల్గొనగా హైదరాబాద్‌లో షూట్ జరిగింది. ఇది టెస్ట్ షూట్ అని, కాదు రెగ్యులర్ షూట్ అని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ విషయాలపై స్పష్టత రావాల్సి ఉంది.

# ముంబైలో ఆఫీస్ కొన్న సన్నీ లియోన్

సినీతారలు, క్రికెటర్స్ లేదా పారిశ్రామిక వేత్తలు చాలామంది ఎప్పటికప్పుడు ఖరీదైన వాహనాలు, ఫ్లాట్స్ వంటివి కొనుగోలు చేస్తూ ఉంటారు. ఇప్పటికే చాలామంది ముంబై వంటి అభివృద్ధి చెందిన నగరాల్లో ఆస్తులను కొనుగోలు చేశారు. తాజాగా ఈ జాబితాలోకి నటి 'సన్నీ లియోన్' కూడా చేరింది. కోట్ల రూపాయలు వెచ్చించి ఓ కమర్షియల్ బిల్డింగ్ కొనుగోలు చేసింది. బర్త్ డే సాంగ్స్‌కు కేర్ ఆఫ్ అడ్రస్‌గా పాపులర్ అయిన సన్నీ లియోన్.. ముంబైలోని ఓషివారాలో రూ. 8 కోట్లకు ఆఫీస్ స్థలాన్ని కొనుగోలు చేసినట్లు స్క్వేర్ యార్డ్స్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్ వెల్లడించింది. ఇక్కడే ఆమె తన కార్యకలాపాలను కొనసాగించే అవకాశం ఉంది. బిగ్ బి, అజయ్ దేవగన్, కార్తీక్ ఆర్యన్ కార్యాలయాలు ఉన్న భవనంలోనే సన్నీ లియోన్ కార్యాలయాన్ని కొనుగోలు చేసింది. ఆస్తి రిజిస్ట్రేషన్ పత్రాల ప్రకారం.. కొనుగోలుకు సంబంధించిన లావాదేవీ ఫిబ్రవరి 2025లో జరిగినట్లు సమాచారం.సన్నీ లియోన్ ఆస్తిని.. ఆనంద్ కమల్నాయన్ పండిట్ %డ% రూపా ఆనంద్ పండిట్ యాజమాన్యంలోని ఐశ్వర్య ప్రాపర్టీ అండ్ ఎస్టేట్స్ నుంచి కొనుగోలు చేసింది. ఆనంద్ పండిట్.. టోటల్ ధమాల్, చెహ్రే మరియు ది బిగ్ బుల్ వంటి చిత్రాలను నిర్మించారు. సన్నీ లియోన్ కొనుగోలు చేసిన ఆఫీస్ స్థలంలో 176.98 చదరపు మీటర్ల (1,904.91 చదరపు అడుగులు) కార్పెట్ ఏరియా, 194.67 చదరపు మీటర్ల (2,095 చదరపు అడుగులు) బిల్ట్ అప్ ఏరియా వంటివి ఉన్నాయి. అంతే కాకుండా ఇందులో మూడు కార్ పార్కింగ్ స్థలాలు కూడా ఉన్నాయి. ఈ లావాదేవీకి రూ. 35.01 లక్షల స్టాంప్ డ్యూటీ చెల్లింపు, మరో రూ. 30,000 రిజిస్ట్రేషన్ ఛార్జీలు చెల్లించాల్సి వచ్చింది.



# ఆంధ్రప్రదేశ్‌కు మూడో స్వర్ణం

డెహ్రాడూన్: జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ ఖాతాలో మూడో స్వర్ణ పతకం చేరింది. బుధవారం మహిళల కనోయ్ స్లాలోమ్ కే-1 విభాగంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నాగిడి గాయత్రి పసిడి పతకం సాధించింది. అంతకుముందు వెయిట్‌లిఫ్టింగ్‌లో నీలంరాజు, పల్లవి బంగారు పతకాలు గెలిచిన సంగతి తెలిసిందే. బుధవారమే ఆర్చరీలో ఆంధ్రప్రదేశ్‌కు ఒక రజతం, ఒక కాంస్యం లభించాయి. కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో తిరుమూరు గణేశ్ మణిరత్నం-మాదాల సూర్య హంసిని జోడీ రజత పతకం గెలిచింది. ఫైనల్లో గణేశ్-సూర్య హంసిని ద్వయం 148-154 పాయింట్ల తేడాతో రిషభ్ యాదవ్-దీప్షిక (హరియాణా) జంట చేతిలో ఓడింది. కాంపౌండ్ పురుషుల వ్యక్తిగత విభాగంలో తిరుమూరు గణేశ్ మణిరత్నం కాంస్య పతకం సంపాదించాడు.

### తెలంగాణకు కాంస్యం

మరోవైపు తెలంగాణ ఖాతాలో బుధవారం ఒక కాంస్య పతకం చేరింది. మహిళల ఆర్చరీ కాంపౌండ్ టీమ్ విభాగంలో చికిత, మానస నయన, శ్రేష్ఠ రెడ్డి, మన్సూరా హసీబాలతో కూడిన తెలంగాణ జట్టు కాంస్య పతకాన్ని దక్కించుకుంది.

తెలంగాణ జట్టు 232 పాయింట్లు స్కోరు చేసి మూడో స్థానంలో నిలిచింది. బుధవారం పోటీలు ముగిశాక ఆంధ్రప్రదేశ్ 3 స్వర్ణాలు, 1 రజతం, 4 కాంస్యాలతో కలిపి 8 పతకాలతో 18వ స్థానంలో... తెలంగాణ 1 స్వర్ణం, 3 కాంస్యాలతో కలిపి 4 పతకాలతో 25వ స్థానంలో ఉన్నాయి.

## ప్లేయర్ ఆఫ్ ద మంత్ రేసులో వరుణ్ చక్రవర్తి

జనవరి నెల ప్లేయర్ ఆఫ్ ద మంత్ నామినీస్ వివరాలను ఐసీసీ ఇవాళ (ఫిబ్రవరి 6) ప్రకటించింది. పురుషుల విభాగంలో ముగ్గురు స్పిన్నర్లు ఈ అవార్డు కోసం నామినేట్ అయ్యారు. పాక్ వెటరన్ స్పిన్నర్ నోమన్ అలీ, విండీస్ స్పిన్నర్ జోమెల్ వార్రికన్, టీమిండియా మిస్టర్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డు రేసులో నిలిచారు. మహిళల విభాగంలో ఆస్ట్రేలియా బ్యాటర్ బెత్ మూనీ, విండీస్ స్పిన్నర్ కరిష్మ రామ్హారాక్, భారత యువ సంచలనం గొంగడి త్రిష జనవరి నెల ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డుకు నామినేట్ అయ్యారు.



నోమాన్ అలీ: ఈ పాకిస్తానీ వెటరన్ స్పిన్నర్ జనవరి నెలలో టెస్ట్‌ల్లో అత్యుత్తమంగా రాణించాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25లో భాగంగా వెస్టిండీస్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో నోమాన్ 16 వికెట్లు పడగొట్టాడు. ఇందులో ఓ 10 వికెట్ల ఘనతతో పాటు హ్యాట్రిక్ ప్రదర్శన ఉంది. నోమాన్ ప్లేయర్ ఆఫ్ ద మంత్ అవార్డుకు నామినేట్ కావడం ఇది రెండోసారి. నోమాన్.. గతేడాది అక్టోబర్‌లో ఈ అవార్డు గెలుచుకున్నాడు.

వరుణ్ చక్రవర్తి: ఈ టీమిండియా మిస్టరీ స్పిన్నర్ టీ20ల్లో రీఎంట్రీ ఇచ్చాక చెలరేగిపోతున్నాడు. జనవరి నెలలో ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో వరుణ్ విశ్వరూపం ప్రదర్శించాడు. ఈ నెలలో జరిగిన 4 మ్యాచ్‌ల్లో వరుణ్ 12 వికెట్లు తీశాడు. ఇందులో ఓ ఐదు వికెట్ల ప్రదర్శన ఉంది. ఈ ప్రదర్శనల తర్వాత వరుణ్ టీ20 ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి ఎగబకాడు.

జోమెల్ వార్రికన్: 32 ఏళ్ల ఈ కరీబియన్ స్పిన్నర్ జనవరి నెలలో పాక్‌తో జరిగిన రెండు టెస్ట్‌ల్లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఈ సిరీస్‌లో అతను 19 వికెట్లు తీసి లీడింగ్ వికెట్‌టేకర్‌గా నిలిచాడు. ఫలితంగా ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు కూడా గెలుచుకున్నాడు. ఈ సిరీస్‌లో వార్రికన్ బ్యాటింగ్‌లోనూ పర్వాలేదనిపించాడు. రెండో టెస్ట్‌లో ఐదు వికెట్ల ప్రదర్శనతో చెలరేగడంతో విండీస్ పాక్ గడ్డపై 34 ఏళ్ల తర్వాత విజయం సాధించింది.

బెత్ మూనీ: ఈ ఆసీస్ వికెట్‌కీపర్ బ్యాటర్ ఇంగ్లండ్‌తో జరిగిన మల్టీ ఫార్మాట్ యాషెస్ సిరీస్‌లో సత్తా చాటింది. ఈ సిరీస్‌లోని టీ20 మ్యాచ్‌ల్లో మూనీ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయింది. టీ20 సిరీస్‌లోని మూడు మ్యాచ్‌లో మూనీ 75, 44, 94 నాటౌట్ స్కోర్ల సాయంతో 213 పరుగులు చేసింది. ఫలితంగా ఆసీస్ టీ20 సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది.



# తొలి వన్డేలో టీమిండియా ఘన విజయం

టీమిండియా లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ రవీంద్ర జడేజా అంతర్జాతీయ క్రికెట్‌లో ఓ అరుదైన మైలురాయిని తాకాడు. నాగ్‌పూర్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి వన్డేలో మూడు వికెట్లు తీసిన జడేజా.. అంతర్జాతీయ క్రికెట్‌లో 600 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. తద్వారా భారత్ తరపున ఈ ఘనత సాధించిన ఐదో బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు.



## చరిత్ర సృష్టించిన రవీంద్ర జడేజా

జడ్డూకు ముందు అనిల్ కుంబ్లే (953), రవిచంద్రన్ అశ్విన్ (765), హర్భజన్ సింగ్ (707), కపిల్ దేవ్ (687) మాత్రమే 600 అంతర్జాతీయ వికెట్లు పడగొట్టారు. భారత్ తరపున 600 వికెట్లు పడగొట్టిన తొలి లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ జడేజానే.

ఏకైక భారత స్పిన్నర్

ఈ ఘనత సాధించిన అనంతరం జడేజా మరో భారీ రికార్డు కూడా సొంతం చేసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 600 వికెట్లతో పాటు 6000 పరుగులు చేసిన ఏకైక భారత స్పిన్నర్‌గా రికార్డు నెలకొల్పాడు.

తాజా ప్రదర్శనతో జడ్డూ.. ఇంగ్లండ్‌పై వన్డేల్లో అత్యధిక వికెట్లు (43) సాధించిన బౌలర్‌గానూ రికార్డుల్లోకెక్కాడు. ఈ మ్యాచ్‌కు ముందు ఈ రికార్డు ఇంగ్లండ్ దిగ్గజ పేసర్ జేమ్స్ ఆండర్సన్ పేరిట ఉండేది. ఆండర్సన్ భారత్‌తో జరిగిన వన్డేల్లో 40 వికెట్లు తీశాడు. వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక వికెట్లు (198 మ్యాచ్‌ల్లో 223 వికెట్లు) తీసిన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ల జాబితాలో జడ్డూ నాలుగో స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో లంక దిగ్గజం సనత్ జయసూర్య (445 మ్యాచ్‌ల్లో 323 వికెట్లు) అగ్రస్థానంలో ఉండగా.. షకీబ్ అల్ హసన్ (247 మ్యాచ్‌ల్లో 317), డేనియల్ వెటోరీ (295 మ్యాచ్‌ల్లో 305) రెండు, మూడు స్థానాల్లో నిలిచారు.

ఇంగ్లండ్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను టీమిండియా ఘనంగా ప్రారంభించింది. నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి వన్డేలో భారత్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్.. టీమిండియా బౌలర్లు చెలరేగడంతో 248 పరుగులకే (47.4 ఓవర్లలో) ఆలౌటైంది. రవీంద్ర జడేజా, హర్షిత్ రాణా తలో మూడు వికెట్లు తీసి ఇంగ్లండ్‌ను దెబ్బ కొట్టారు. షమీ, అక్షర్, కుల్దీప్ తలో వికెట్ తీశారు.

ఇంగ్లండ్ బ్యాటర్లలో జోస్ బట్లర్ (52), జేకబ్ బేతెల్ (51) హాఫ్ సెంచరీలతో రాణించగా.. ఓపెనర్లు బెన్ డకెట్ (32), ఫిలిప్ సాల్ట్ (43) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. రూట్ 19, బ్రూక్ 0, లివింగ్‌స్టోన్ 5, కార్స్ 10, ఆదిల్ రషీద్ 8, సాకిబ్ మహమూద్ 2 పరుగులు చేసి ఔటయ్యారు. ఆఖర్లో జోఫ్రా ఆర్చర్ (21 నాటౌట్) బ్యాట్ ఝులిపించడంతో ఇంగ్లండ్ ఈ మాత్రం స్కోరైనా చేయగలిగింది.

అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్.. 38.4 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఛేదనలో ఓపెనర్లు రోహిత్ శర్మ (2), యశస్వి జైస్వాల్ (15) త్వరగా ఔటైనా.. మిడిలార్డర్ బ్యాటర్లు శ్రేయస్ అయ్యర్ (59), శుభ్‌మన్ గిల్ (87), అక్షర్ పటేల్ (52) అద్భుతంగా ఆడారు. ముఖ్యంగా శ్రేయస్ మెరుపు ఇన్నింగ్స్ ఆడి మధ్యలోనే భారత్ గెలుపు ఖరారు చేశాడు. హార్దిక్ పాండ్యా (9 నాటౌట్), రవీంద్ర జడేజా (12 నాటౌట్) భారత్‌ను విజయతీరాలకు చేర్చారు. ఇంగ్లండ్ బౌలర్లలో సాకిబ్ మహమూద్, ఆదిల్ రషీద్ తలో రెండు వికెట్లు పడగొట్టగా.. ఆర్చర్, జేకబ్ బేతెల్ చెరో వికెట్ దక్కించుకున్నారు. రెండో వన్డే కటక్ వేదికగా ఫిబ్రవరి 9న జరుగనుంది.

### జడేజా@600

ఈ మ్యాచ్‌లో టీమిండియా లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ రవీంద్ర జడేజా ఓ అరుదైన మైలురాయిని తాకాడు. ఈ మ్యాచ్‌లో మూడు వికెట్లు తీసిన జడేజా.. అంతర్జాతీయ క్రికెట్‌లో 600 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. తద్వారా భారత్ తరపున ఈ ఘనత సాధించిన ఐదో బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు.

జడ్డూకు ముందు అనిల్ కుంబ్లే (953), అశ్విన్ (765), హర్భజన్ సింగ్ (707), కపిల్ దేవ్ (687) మాత్రమే 600 అంతర్జాతీయ వికెట్లు పడగొట్టారు. భారత్ తరపున 600 వికెట్లు పడగొట్టిన తొలి లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్, అలాగే అంతర్జాతీయ క్రికెట్‌లో 600 వికెట్లతో పాటు 6000 పరుగులు చేసిన ఏకైక భారత స్పిన్నర్ జడేజానే.

### నిరాశపరిచిన జైస్వాల్

ఈ మ్యాచ్‌తో వన్డే క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన హర్షిత్ రాణా తనపై పెట్టుకున్న అంచనాలకు న్యాయం చేశాడు. ఈ మ్యాచ్‌లో తొలుత ధారాళంగా పరుగులు సమర్పించుకున్న ఆతను.. ఆతర్వాత కోలుకుని మూడు వికెట్లు తీశాడు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్ ఆరంభంలో ఫిల్ సాల్ట్ రాణాకు చుక్కలు చూపించాడు. ఇదే మ్యాచ్‌తో వన్డే అరంగేట్రం చేసిన మరో భారత ఆటగాడు యశస్వి జైస్వాల్ నిరాశపరిచాడు. ఈ మ్యాచ్‌లో జైస్వాల్ 22 బంతుల్లో 15 పరుగులు చేసి ఔటయ్యాడు.

### రోహిత్ వైఫల్యాల పరంపర

అంతర్జాతీయ క్రికెట్‌లో రోహిత్ వైఫల్యాల పరంపర కొనసాగింది. ఈ మ్యాచ్‌లో అతను 7 బంతులు ఎదుర్కొని 2 పరుగులకే ఔటయ్యాడు. ఇటీవలికాలంలో ఫార్మాట్లకతీతంగా రోహిత్ ప్రదర్శనలు చాలా దారుణంగా ఉన్నాయి. గత 16 ఇన్నింగ్స్‌ల్లో రోహిత్ కేవలం ఒకే అర్ధ సెంచరీ చేశాడు.



## ఇంగ్లండ్‌తో తొలి వన్డే.. భారత్‌కు భారీ షాక్

నాగ్‌పూర్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి వన్డేలో టీమిండియాకు భారీ షాక్ తగిలింది. స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లిమెకాలి గాయం కారణంగా ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. ప్రాక్టీస్ సెషన్‌లో కోహ్లికి గాయమైనట్లు టాస్ సందర్భంగా భారత కెప్టెన్ రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. నిజంగా భారత్‌కు ఇది గట్టి ఎదురు దెబ్బ అనే చెప్పాలి. ఛాంపియన్స్ ట్రోఫీ సన్నహాకాల్లో భాగంగా జరుగుతున్న ఈ సిరీస్‌తో కోహ్లి తన ఫామ్‌ను అందుకుంటాడని అంతా భావించారు. కానీ గాయం కారణంగా విరాట్‌కే బెంచ్‌కే పరిమితం కావాల్సి వచ్చింది.

అతడి స్థానంలో యువ ఓపెనర్ యశస్వి జైశ్వాల్ వన్డేల్లో భారత తరపున అరంగేట్రం చేశాడు. జైశ్వాల్‌తో పాటు యువ పేసర్ హర్షిత్ రాణా వన్డేల్లోకి అడుగుపెట్టాడు. మహ్మద్ షమీతో పాటు కొత్త బంతిని రాణా పంచుకోనున్నాడు. ఇక ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. కాగా విరాట్ కోహ్లి.. భారత క్రికెట్ దిగ్గజం సచిన్ వరల్డ్ రికార్డుకు చేరువలో ఉన్నాడు. కోహ్లి మరో 96 రన్స్ చేస్తే.. అత్యంతవేగంగా వన్డేల్లో 14,000 పరుగుల మైలురాయిని అందుకున్న ఆటగాడిగా విరాట్ రికార్డులకెక్కుతాడు. ప్రస్తుతం ఈ రికార్డు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉంది. సచిన్ టెండూల్కర్ పేరిట ఉంది. సచిన్ తన 350వ వన్డే ఇన్నింగ్స్‌లో పాకిస్తాన్‌పై ఈ ఫీట్‌ను అందుకున్నాడు. కోహ్లి విషయానికి వస్తే.. 283 వన్డే ఇన్నింగ్స్‌లలో 58.18 సగటుతో 13906 పరుగులు చేశాడు. ఒకవేళ నాగ్‌పూర్ వన్డేలో కోహ్లి ఆడి ఉంటే సచిన్ రికార్డు బద్దలయ్యే అవకాశముండేది.